
PICTURES

# వందే మాతరమ్

M. Subbarao 1939

## నిర్మాతలు:

★

కథ:

బి. యన్. రెడ్డి

కవి:

స. వెం. రాఘవాచార్య

సంగీతం:

చిత్తూరు వి. నాగయ్య

సినిమా అనుకరణం:

రామనాథ్

చిత్రగ్రహణం అండ్ మౌంటింగ్:

రామనాథ్

శబ్దగ్రహణం అండ్ కళా దర్శకత్వం:

శేఖర్

ఎడిటింగ్:

మణి

దర్శకత్వం:

బి. యన్. రెడ్డి

నిర్మాణము: న్యూటోన్ స్టూడియోస్
మద్రాస్.

# పాత్రధారులు

| | |
|---|---|
| నాగయ్య | — రఘురామ్ |
| కాంచనమాల | — జానకి |
| దొరసామి | — రామయ్య |
| శేషమాంబ | — పార్వతమ్మ |
| సుబ్బారావు | — పుల్లయ్య |
| గౌరీపతిశాస్త్రి | — గోపాలం |
| రాఘవన్ | — వెంకయ్య |
| కల్యాణి | — జయలక్ష్మి |
| మిస్ లక్ష్మీదేవి | — కాంతం |
| లింగమూర్తి | — డాక్టరు |
| కృష్ణమూర్తి | — రాజాబహదూర్ |
| మాస్టర్ కృష్ణ | — ఆనంద్ II |
| కుమారి వుషారాణి | — ఆనంద్ I |
| కుమారి రాజేశ్వరి | — ఆశ్రమబాలిక |
| అప్పలసామి | — రైతులు |
| సుబ్బారావు | — రైతులు |
| రామారావు | — రైతులు |
| వెంకటేశ్వర్లు | — రైతులు |
| మాస్టర్ సాబు | — బిచ్చగాళ్లు |
| మాస్టర్ విఠల్ | — బిచ్చగాళ్లు |

# అభినందనమ్

ఈ చిత్రనిర్మాణానికి సంపూర్ణసహకారసానుభూతులుచూపి దీన్నివిజయవంతము, కళాప్రపూర్ణమూ కావించిన ఈక్రింది అధికారవర్గానికి, సంస్థలకు, మిత్రులకూ మా కృతజ్ఞతాభినందనాలు అందజేస్తున్నాము.

ఆర్కిలాజికల్ డిపార్టుమెంటు (ఢిల్లీ),
మద్రాస్ పోర్టు ట్రస్ట్.
మద్రాస్ సొసైటీ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రెన్
ఉమ్మిడి రామయ్యచెట్టి, గురుసామిచెట్టి అండ్ కంపెనీ
రిలయన్స్ మోటార్ కంపెని
కిషన్‌చంద్ చెల్లారామ్

శ్రీ సర్ యస్. రాధాకృష్ణన్
వి. ఆర్. చిత్ర
వి. గోవిందరాజాచార్య
చేమకూర సత్యనారాయణ
శివలింగ శంభుప్రసాద్ గార్లు, మరి ఇతరులు

— వాహినీ పిక్చర్సు లిమిటెడ్

# కథాసంగ్రహము

రఘురామయ్య పల్లెటూరి రైతుబిడ్డ. పెద్ద చదువులుచదివి తన జీవితం ఒకమార్గానికి వచ్చినతరవాత తన కనుకూలవతియైన పిల్లని పెళ్లాడాలని నిశ్చయించుకున్నాడు. కాని అతని తండ్రి— రామయ్య, చవతితల్లి పార్వతి అయిదువేల రూపాయీల కట్నం తెచ్చే ఒక పిలని నిర్ణయించారు. తనకిప్పుడు పెళ్లి వద్దని రఘూ ఎంత బతిమాలుకున్నా తండ్రి వినక—"నా మాట వినకపోతే కొడుకే పుట్టలేదనుకుంటా" నని బెదరించాడు. పాపం! రఘూ మారుమాటాడక మీ కిష్టమైతే సరేనన్నాడు.

పెళ్లి జరుగుతూవున్నది. మంగళసూత్రం కట్టేసమయం. రఘూ సూత్రం చేతపుచ్చుకుని పెళ్లికూతురు జానకిముందు నుంచున్నాడు మెళ్లోకట్టడానికి. "ఆగు వల్లకాదు, ఇస్తామన్న కట్నం 5000 రూపాయలూ యిస్తేకాని పుస్తె కట్టకూడదు" అని రామయ్య కేక పెట్టాడు. రఘూ మళ్లీ ధర్మసంశయంలో పడ్డాడు. జానకి జాలిగా ఆతనివంక చూచింది. రఘూ ఆమె కళ్లల్లోకి చూచాడు. వెంటనే మంగళసూత్రం కట్టినాడు. తలిదండ్రులు తమమాట వినలేదే అని నొచ్చుకున్నారు.

బలవంతపు పెళ్లయినా, రఘూ ప్రేమజీవనం-విద్యాభ్యాసం ఒక్కరకాన నడిచిపోయినయి-జానకి కడుపు పండి ఒక కొడుకును కన్నది. రఘూ బి. య్యే. కడపటిసంవత్సరం పరీక్షకోసం విడిచి

పోలేక, జానికిని విడిచి పట్నానికి బయలుదేరాడు. జానకి కన్నీటితో భర్తను సాగనంపింది.

రఘూ కళాశాలలో చేరిందిమొదలు ధనవంతురాలైన జయలక్ష్మితో సహవాసంకలిగింది. ఆమె అతనిమీద బద్ధానురాగయై అతన్ని పెళ్లాడి, అతనితో కలిసి దేశాన్ని వుద్ధరించాలని ఉవ్విళ్లూరుతూవుంది. కాని, ఈ సంగతి రఘూకి తెలియదు. జయ చెప్పనూలేదు.

పరీక్షలైనయి. రఘూ యింటికి బయలుదేరుతున్నాడు. జయ మిత్రులతోకలిసి హంపీయాత్రకు ప్రయాణంకట్టింది. పట్టి బలవంతంమీద రానున్న రఘూనుకూడా కదిలించింది. అందరూ ఆ శిధిల వీరక్షేత్రంలో విస్మృతమవుతూన్న ఆంధ్ర యశోరేఖలు చూచి ఆనందించారు. ఆంధ్రజాతి పతనానికి అశ్రుబిందువులు రాల్చారు. ఆవేశపడ్డారు. ఆ క్షణంలో వారిలో ఆంధ్రుల వీర్య విక్రమాలు ఒక్కసారి ఉజ్జీవించినయి.

తిరుగుప్రయాణం. రైలుస్టేషనులో రఘూ మాటవరుసన తా నిదివరకే పెళ్లాడినట్టు, ఒక కుమారుడున్నట్టు జయలక్ష్మికి చెప్పాడు. జయకు నడుములు విరిగిపోయినయి. ఆమె కట్టుకుంటున్న గాలిమేడలన్నీ క్రక్కదలి కూలిపోయినయి.

అశ్రుబిందువులతో ఆమెయిచ్చిన వీడ్కోలు పుచ్చుకుని రఘు యిల్లు చేరాడు. ఉద్యోగప్రయత్నము సాగించాడు. ఉద్యోగం

నానాటికీ దూరమైపోయింది. వూరి వారందరికీ ఆతని ఉద్యోగపు గొడవే. తండ్రి కొడుకు లిద్దరూ ఆ గొడవతో అట్టుడుకిపోయినారు. "వేలాది సొమ్ము తగలవేసి వెధవముండల్లే యింట్లో కూచున్నావు. నీ చదువుతో నాయిల్లు గుల్లయిపోయిం" దని ఒకనాడు తండ్రి కొడుకును తీవ్రంగా మందలించాడు. రఘు మనస్సుకుకూడా అలాగే తోచింది.

ఎంత నిబ్బరించినా ఆతని మనస్సు శాంతించలేదు. ఉద్యోగం సంపాదించంది ఇక ఈ యింట్లో కాలుపెట్టనని బయలు దేరాడు. పాపిం! జానకి యెన్నోరకాల చెప్పిచూచింది....ప్రయోజనం కనిపించలేదు. చివరికాతనికి తెలియకుండా ఆతని పెట్టెలో కొన్ని నగలూ—ఆతని బి. య్యే. పట్టా పెట్టి ప్రయాణం చేసింది. మళ్లీ ఈ జన్మలో—వాక్యం పూర్తిచెయ్యకుండానే జానకి శిరసు ముద్దాడి తిరిగిచూడకుండా రఘు జీవితాంధకారంలోనుంచి బయట పడటానికి అంధకారంలో బయలుదేరి వెళ్లాడు.

మంచి వెంటనే కీడు. జానకి నగలు పోయినసంగతి ఆడ బిడ్డ, కాంతం, పెళ్లిలోబైటపడింది. ఎంతగా నొక్కిఅడిగినా జానకి నిజంచెప్పలేదు. అత్తగారు పార్వతికి దీనితో పళ్లమండింది. మాటమీద యాట—పెరిగినయి. పెళ్లికివచ్చిన తండ్రితోసహా జానకిని యింట్లోనుంచి వెళ్లగొట్టింది. జానకితండ్రి వెంకయ్య అనునయాలు ఆమెమీద ఏమీ పని చెయ్యలేదు. నీ కూతుర్ని ఇలా చేసినప్పుడు నా బాధ నీకు తెలుస్తుందని బయలుదేరాడు. జానకి

ఎదురువచ్చిన కొడుకును, ఆనందుని ఎత్తుకుని ముష్టిదానికి మల్లే నన్ను వెళ్లగొడుతున్నారు నాన్నా అని బావురుమన్నది. పార్వతి జానకి చంకలోవున్న ఆనందుణ్ణి విడదీసి—ఒంటిగా పొమ్మన్నది. కడుపుతీపి ఆ కన్నతల్లికే తెలుసు—కన్నీటి కాలువతో జానకి కదిలిపోయింది.

కాంతం పెళ్లయింది. అభంపోయి శుభం వచ్చిందని పార్వతి సంతోషించింది. కాని, అల్లుడి పోకిళ్ల రామయ్యకు నచ్చ లేదు. ఆతనితో ఆతని సంసారం నాశనమైపోతున్నది. రఘు ఉద్యోగంకోసం ఎక్కిదిగని గడపలేదు. అంతా వృధా. చివరికి జానకి యిచ్చిన సొమ్ములుకూడా పోగొట్టుకున్నాడు.....ఒక ఆషాఢ భూతి మాటలునమ్మి. తుట్టతుదకు కూలీ అయినాడు.

తండ్రినికూడా కోలుపోయి జానకి అత్తనాశ్రయించియించినా ఆమె గడప త్రొక్కనీయ లేదు. అంతకుమునుపే ఆ యింట్లో బాధపడలేక ఆనందం తల్లిని వెతుక్కుంటూవెళ్లాడు. ఎప్పుడూ కష్టాలే కాపురం వుండవు. ఎన్నడో ఉబుసుపోకకు వందేమాతరమ్ పేరుతో కొన్న లాటరీ టికెట్టుకు మొదటి బహుమానం వచ్చి రఘు లక్షాధికారి అయినాడు. ఆతడు కష్టాలు గట్టెక్కినవన్న సంతోషంతో యింటికి వచ్చాడు. ఏమి లాభం!

ఎవరికోసం ఆత డన్నికష్టాలు భరించాడో ఆ జానకీ ఆనం దులు యింట్లోలేరు. ముగ్గురూ మూడుదారులు! ఎవరూ వారిజాడ

ఆంధ్రదేశము బ్లాలైబ్రరి



చెప్పరు, కట్టకడకు జానకి పుట్టింటిలో వున్నట్టు మేనత్త కొడుకు గోపాలం చెప్పాడు. కడప్రాణంతో రఘు అక్కడ వ్రాలాడు. అక్కడా జానకి లేదు — జాడాకూడా తెలియలేదు. అత్త వారివూరిలో ప్లేగువచ్చి జనమంతా వెళ్లిపోయారు. ఆ వ్యాధి ముందుగా రఘు అత్తవారింటిలోనేవచ్చి వెంకయ్య మరణించా డనీ, జానకికూడా మరణించేవుంటుందని రఘూకి చెప్పారు. దానితో ఆతని ఆశలన్నీ అంతరించినయి. ఆత్మహత్యకు పూను కున్నాడు.

కాని అవూళ్లోనే ప్లేగుహాస్పత్రిలో పనిచేస్తున్న డాక్టరు, జయలక్ష్మిమామ, దేవుడికి మల్లే అడ్డంవచ్చి చావనీలేదు. అది పౌరుష ధర్మంకాదని బోధించి తనవెంట మద్రాసుకు తీసుకు వెళ్లాడు—

జానకి గ్రామేకరాత్రంగా ఆనందుణ్ని వెతుక్కుంటూ ఒక దేవాలయంలో కలుసుకుంది తల్లీ కొడుకులు, రఘుని వెతు క్కుంటూ—మద్రాసులో కలుసుకోగలమనే ఆశతో—పట్నానికి చేరుకున్నారు. పూవులమ్మి జీవనం సాగిస్తున్నారు.

రఘుకి డాక్టరుద్వారా మళ్లీ జయలక్ష్మితో సహవాసం కలిగింది. డాక్టరు స్వదేశపరిశ్రమల్ని వుద్ధరించి భారతదేశ దారి ద్ర్యం తొలగించమని రఘూకు జీవనపరమార్థం చూపించాడు. అంతకు పూర్వమే ఒకపాఠశాల నడుపుతూన్న జయలక్ష్మి రఘూ ప్రయత్నాలన్నింటికి సహాయభూతురాలుగా నిలిచి పనిచేస్తున్నది.

జానకీ రఘురాము లిద్దరూ ఒకేనగరంలో కాపురంవుం టున్నా పరస్పరం కలుసుకోకుండా, తెలుసుకోకుండా, కొన్నియేళ్లు గడిచిపోయినయి. ఒకనాడు ఆనందుడివద్ద జయా, రఘూ పూలు కొన్నారు. అప్పుడు జానకి రఘును చూచింది. ప్రక్కనవున్న ఆమె యెవరు? అతడు ఆమెతో వుంటున్నాడని ఉపశ్రుతి. ఆమె నంతగా ప్రేమించినవాడు అలా చేస్తాడని జానకి యెలా నమ్ముతుంది? ఆ రాత్రి అతని యిల్లు కనుక్కొని సంగతి తెలుసుకుంది. ఆమె అనుమానం బలపడింది. అంతే, మళ్లీ ఆమె లేవలేదు. ఆ మనో వ్యాధితోనే ఆమె పూలమ్ముతూవుండి ఒకనాడు బాజారులో సొమ్మ సిల్లి పడిపాయింది. ఆ సమయానికే అటుపోతూన్న జయ ఆమెను తన యింటికి తీసుకుపోయి చికిత్స చేయించింది. ఆమెనూ, ఆనం దుణ్నీ ఎంతో దయగా చూస్తోంది.

ఈ సమయంలో రఘు లేడు. తండ్రి ప్రమాదస్థితిలో వున్నాడని గోపాలంకబురుచేస్తే వెళ్లాడు. చివరికావృద్ధుడు కొడుకు కోడళ్లకే కాక—కొంపకుకూడా దూరమై గోపాలం యింట్లో మరణించాడు. రఘు ఆ కార్యాలలో అక్కడ వుండిపోయాడు.

జానకి క్రమంగా తేరుకున్నది. ఇల్లు నలువైపులూ పరీ క్షించింది. ఎక్కడబట్టినా తన భర్త బొమ్మలే. అందులోనూ జయతోకలిసి. జయలక్ష్మి రఘూ పెళ్లిచేసుకున్నట్టు ఆమె రూఢి పరుచుకుంది. ఆమె తన భర్తకు తా నివ్వలేని సుఖం ఇస్తు న్నది. ఇప్పుడు కర్తవ్యం?

రేపు రఘు మద్రాసుకు తిరిగి వస్తాడు. తన రహస్యం బైటపడుతుంది. దానితో తన భర్తకే కాదు—తనను బ్రతికించి, తననూ, తన బిడ్డనూ ఎంతో దయతోచూస్తున్న ఆ సౌదరికే — ఎడతెగని బాధ కలుగుతుంది. వారి ఆశలన్నీ అణగారిపోతయి. అది ఆమెను బాధించింది. భర్త సౌఖ్యంకంటే భార్య కోరవలసిందిలేదు. జయలక్ష్మి రఘూను పిలుచుకురావటానికి స్టేషనుకి వెళ్లినప్పుడు జానకి, ఆమెపేర ఒకజాబు వ్రాసిపెట్టి, యింట్లో నుంచి వెళ్లిపోయింది. రఘూ జయా స్టేషన్‌నుంచి యింటి కొచ్చారు. ఆనందం అమ్మలేదంటూ జయలక్ష్మికి ఎదురు వచ్చాడు. ఇల్లంతా వెతికాడు. ఉత్తరం దొరికింది. ఆ జాబుచూచి రఘు నిలువునా కూలిపోయాడు "జానకీ" అంటూ—జానకికోసం అత దెంతగా శోకిస్తున్నాడో — జయలక్ష్మితో అతని కేమి సంబంధమో జానకి కెవ్వరుచెప్పారు? అనుమానం పెనుభూతం — అదే చేతికి చిక్కిన పెన్నిధానాన్ని కాలతన్నించింది. ఉన్న తల్లిని కూడా కోల్పోయిన ఆ ఆనందుడికి — జానకి తిరిగీ బ్రతికివచ్చినదని ఆశపడ్డ అ రఘూకి ముందు గతి ఏమిటి? — అ నిర్మల ప్రేమ జీవనుల్ని యిన్నిబాధలు పెట్టిన పార్వతీ—కాంతం గతి ఏమవుతుంది? ఇలా విషాదాంతంగా ఈ చరిత్ర ముగియడమే మంచిదా?— తెరమీద చూడండి....

> ఈ చిత్రంలోని పాటలు, పద్యాలు
> హచ్చిన్సు రికార్డులలో దొరకును.

# పాటలు - పద్యాలు

పిల్లలు:—

(1)

తూరుపు తెలతెలనాయె—పోయెను చలీబడాయీ॥
చల్లనుచిలుకూ మా వదినా॥ తూ॥
వడివడినీ—మేలుకొనీ—చలిది తినీ—
తయారాయెచూడూ—జీతగాడూ—యెడ్లజోడూ॥ తూ॥
మేలుకొలుపుతోడా—అదుగదో రాగలోలా
మా వుషారాణీ—జోతినీబూని—బిరబిరా చేరరాగా॥ తూ॥

జానకి:—

(2)

సుందరమాలతి! ఎందరి మనమిటు కరచి కులికెదవే

రఘు:—

జానకి! మాలతి జీవనశోభా రామమధువ్రతు పాలేనే.

రఘు & జానకి:—

పూలపరిమళము అందమువోలె
విడక వెలిగెదమే
వెలదిసంజా వెన్నెలనిశలూ
ప్రేమసుధతో మధురములుగా
మేనులె విడిగా మనసు లొకటై
గడపివేయుదమే—

(3)

జానకి:—

సుఖజీవనసుధానిధానా నీ మోముగనీ మురిసేరా
విను పాడెద మురళీగీతి ఊ౯ అను అను వినరా తనయా
రా ఆడుము మధురాకారా
దరహసితవదన సుకుమారా.

వందేమాతరమ్

జానకి:—

(4)

దివ్యఫలదాయీకాదా జీవితేశుని సేవా
ఇహపరసుఖములదోవా—జీవితేశుని సేవా॥—
వలపను జలమున కాళ్లడిగీ—నా
కనుబువులా పూజించీ—
పతిదరహాససుధాకరకాంతుల •
తేలియాడుదు నేనూ—
జీవితేశుని సేవా—దివ్య—

రఘు:—

(5)

సీ॥ ఇట తెల్గుకవికోటి నృపులకై దండతో
యేనుగులెక్కి యూరేగినారు
ఇచట సంగీతసాహిత్యాలు వాహినీ
మూర్తులై రసికులముంచితేల్చె
ఇట తెల్గుబావుటా యెత్తిన తలదింప
కానేతుకటకాంత మాక్రమించె
ఇచట స్వేచ్ఛారక్షకే తెల్గువీరులు
నెత్తురోడిచి శయనించినారు
ఇచట ఎట కాలుమోపిన ఏ తెలుంగు
జోదుగుండియనో త్రొక్కుచుంటిననుచు
కనుల జడివానగురియు: ఈ గతినిగాంచి
ఏద్వకుండునె తెలుగువాడెవ్వడైన!

జానకి:—

(6)

ఓ మురళీ! ఓ మురళీ! మురారి నీదరిలేదా మురళీ
పువుపొదమాటునయేటికోవలకేగి పిల్చితీ పల్కదే—మురళీ
నాపై అలుకో అదేలా తెలుపగదే—

రఘు:—

చిలుకపలికినటు నీవుపిలువా మారుపల్కుట నేగాదా
లతకూనా దరిజేరీ వాపోవునెడా నేనవ్విలినే
బేలా! నీయెదలోన నేనూ వసించిలేనటవే—

రఘూ — జానకి:—

ప్రేమమె ధనమూ ప్రేమమె శాంతీ
ప్రేమమే భవతారకమూ
ప్రేమపూజచేయువారే
సౌఖ్యభూమీపాలకులూ
మానసమురళీ నూదిన ప్రేమా
లభించు నేవేళా—

జయ:—

ఫలమిదియా! ప్రేమజపపూజలకూ
మనసుననాటీ కొలుచుచున్నా
ప్రియతమునే కోరతగనా॥
కలకలరీతీ చిలుకలుగూయ మధురముగా
సాగరముజేరగ ప్రేమాకృతులై
నదులుపొంగి పరుగులువార
ప్రేమఫలమునే కనదగనా॥
సొగసులరాణి చదువులవాణి సలిపి తుదా
వలచినవానీ కలయికలేమీ
గిలికితివా!—

పేరటాళ్లు:—

రఘుకులరాముని ముఖాన వెన్నెలవిరిసినదీ
పొలతీజానకి పూలమాలా పూనివచ్చినదీ
జనకుడు రామునికరమున సీతాకరమును నిలుపా
అరవిరిదండను మనసూ సీతా ధవునీ కొసగినదీ
పరవశయై పతిమూపుదాపుల కొరిగినదీ—

రఘు:— 7

దీన నిరుద్యోగి బాధా
మాన్పెడు సదయులె లేరా

లోకము గుండియ రాయా
భూమీ ధర్మమె లేదా॥
వంచక జనులకు లోనై
సకలము బాసిన నన్నా
జానకి కన జాలేనా
చూచి తా బ్రదికేనా—

ముష్టివాళ్లు:—

బేలతనమూ పడినా ఫలమా
విధిలిఖితము కడచేనా
నేటి ప్రభువూ మరుదినమెవరో
తెలియవశమౌనా—॥ బేల॥
కలిమీ లేమీ
చావును బ్రదుకూ
కాపడి కుండలురా
కర్మను మునిగి
ఫలమును విడిచి
సుఖము కనెదవురా— బేల॥
దేవుండనుకో
విధియని పిలువూ
లోకమాతనిలీలా—ఈ—లోకమాతనిలీలా
పేద నవాబౌ—రాజుగరీబౌ
లోకనాటక మిదిరా॥ బేల॥

జయ:—

స్వేచ్ఛాపథమూ చూపుము మాకో
మాతా భారతభూమాతా॥ స్వేచ్ఛా॥
కులమతకలహము కూలగదోసీ
సంకెళ్లూ తెగగోసీ—మాతా భారతభూమాతా॥
భయములు లేనీ—పరువూ విడనీ
బలసంయుతమగు పౌరుషసీమా

విజ్ఞానంబున వెలిగెడు భూమీ
మాతా—భారతభూమాతా॥
సస్యవినీలా సత్యవిశాలా
ధనరత్నగణాలంకృతరూపా
విగళితభారతజనగణతాపా
మాతా భారత భూమాతా॥

జానకి:—

బ్రతుకు జగతి కృతియౌగా—సతి
తొడిమవిడని విరి
పతినివిడని సతి-బ్రతుకు॥
ప్రేమవియోగుల వలపును బ్రతుకూ
ఆశలతో మునుసాగూ—పే—
రాశలతో మునుసాగూ॥ సతిబ్రతుకు॥

జయ:—

తల్లినిమించే దైవము వేరే
ధారుణిలేదోయీ
స్వరాజ్యమ్మా స్వరాజ్యమాయను సేవాఫలమోయీ
మాతృచరణముల్మపయి సాగిలి మ్రొక్కి చూడుమురా—
ముదమూ గనరా
ఇహమూ పరమదియేరా నీకు జీవన్ముక్తేరా
తనువు ధనము తపసంతా మాతా
పూజాబలికీరా—

ముష్టివాడు:—

నీయడుగులేనమ్మినారా నాసామి నీ॥
నన్ను యిడనాడిపొయ్యేవా॥
చిన్న జాబిలిముందు చేతిలోచెయ్యేసి నీ॥
వొట్టేసి పెడదారి రుచులకాసించేవ॥—
పుచ్చపూవూలాటి పున్నమీయెన్నెల్లో
సరసమాడూతుంటె సదులు తెగిపోతేను

సరదాలు మానినే సరసకూ రాకుంటె
సరిపోయెనని నీవు సరిచింది మరిశావు॥ నీ॥
సీతమ్మ జడతెచ్చి చెరివి నా జడలోన
నీతోడె వోపిల్ల నిన్నిడవ నన్నావు॥ నీ॥

రఘు!—

తరిపివెన్నెలలోన చిరునవ్వులేలా
పూదావిలో మత్తుమందేలా
మలయమారుతములో గిలిగింతలేలా
సెలయేటికీ ముద్దునడలేలా
జానకిలేని ఈ సౌందర్యశోభా
ఈ పాడులోక మీబ్రదుకు నాకేలా

ఆనంద్:—

పూలో—పూలో—పూలో
కనీకొనుడూ—పూలూ
మల్లెమాలతీజాజీ
గులాబీలు విరజాజీ
కనకాంబరి సంపంగీ
నీలాంబరి గేదంగీ
కోరినరంగులపూలూ—పూలూ—
తెనుగుతోటలో పూచినపూలూ
తెనుగుతల్లికట్టినవీ—నా—
తెలుగుతల్లీ కట్టినవీ—పూలు—
దేవార్చనకూ
ప్రేమార్చనకూ
తల్లీపూజా
కివిగోపూలు—పూలో—పూలు